# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 61 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 23 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## మూసారాంబాగ్ పాత వంతెన కూల్చివేత

### వాహనరాకపోకలకు సురక్షితం కాదని నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం): మూసారాంబాగ్ పాత బ్రిడ్జి ప్రస్థానం ఇక ముగిసింది. ఇక్కడ ఇప్పటికే ఓవైపు కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా, పాత బ్రిడ్జి ఇటీవల వచ్చిన భారీ వరదలకు కోతకు గురైంది. దీంతో పటిష్టను పరిశీలించిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు వాహనాల రాకపోకలకు బ్రిడ్జి సురక్షితం కాదని తేల్చారు. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగానే పాత బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు అధికారులు . అంబర్ పేట నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్లేందుకు వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక బ్రిడ్జిపై నుంచి వెళ్లవలెను. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొత్త బ్రిడ్జి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఇప్పటికే కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చిలోపు కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని, అప్పటివరకు రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు.



# నేడు రాష్ట్ర కేబినేట్ భేటీ

### బిసి రిజర్వేషన్లు.. స్థానిక ఎన్నికలపై చర్చ

### కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం)

తెలంగాణ మంత్రి వర్గం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనులపై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

## తెలంగాణలోని

# అన్ని చెక్‌పోస్టులు రద్దు

### రవాణాశాఖ కీలక నిర్ణయం

### సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు.. నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన



రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు

అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం

..మిగతా 2లో



## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం

# రెండేళ్లలో పూర్తి చేయాలి

### సీఎం రేవంత్‌రెడ్డి

### ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై రేవంత్ రెడ్డి సమీక్ష

### రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం)

ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై రేవంత్ రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల వేగవంతం

..మిగతా 2లో

## శబరిమల అయ్యప్పను దర్శించుకున్న

# రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



తిరువనంతపురం, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం)

కేరళ పర్యటనలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలకు చేరుకున్నారు. ఇరుముడితో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆరు కాన్వాయ్‌లతో ద్రౌపది ముర్ము శబరిమలకు చేరుకున్నారు. రాష్ట్రపతి కోసం నిబంధనలు సడలించిన అధికారులు వాహనాల్లో శబరిమల చేరుకునేలా ఏర్పాట్లు చేశారు అంతకుముందు శబరిమలకు వెళ్తున్న క్రమంలో రాష్ట్రపతి పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు ఆమె హెలికాప్టర్‌లో ప్రయాణించారు. ప్రమదం ప్రాంతంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో హెలికాప్టర్ ల్యాండ్ అవుతున్న సమయంలో ఒక్కసారిగా హెలిప్యాడ్ కుంగిపోయింది. హెలికాప్టర్ చక్రం హెలిప్యాడ్ కాంక్రీట్‌లో కూరుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను సరిచేశారు.




## తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం)

తెలంగాణలో నలుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు బుధవారం (సెప్టెంబర్ 22) ఉత్తర్వులు జారీ చేశారు. ఐఏఎస్ అధికారి ఎం. రఘునందన్ రావుకు కమర్షియల్ టాక్స్ అదనపు బాధ్యతలు అప్పగించారు. దేవాదాయశాఖ డైరెక్టర్‌గా ఎస్ హరీశ్‌కు, గనులశాఖ డైరెక్టర్ భవేష్ మిశ్రాకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. దేవాదాయ శాఖ నుంచి శైలేజా రామయ్యను సర్కార్ రిలీవ్ చేసింది. మైన్స్ అండ్ జియాలజి డైరెక్టర్ గా భావేష్ మిశ్రాను నియమించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలను గరిమా అగర్వాల్‌కు అప్పగించింది. గరిమా అగర్వాల్ ప్రస్తుతం సిద్దిపేట అదనపు కలెక్టర్‌గా సేవలందిస్తున్నారు. కాగా, సీనియర్ ఐఏఎస్ అధికారి రిజ్వి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు.



## మైనర్‌పై అత్యాచారం కేసులో

# సంచలన తీర్పు

### నిందితునికి 32 సంవత్సరాల జైలుశిక్ష

### నల్గొండ పోక్సో కోర్టు తీర్పు

### బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశం

నల్గొండ, అక్టోబర్ 22 (నమస్తే ఉదయం)

మైనర్‌ను కిడ్నాప్ చేసి పలుమార్లు అత్యాచారానికి పాల్పడి బలవంతంగా పెళ్లి చేసుకున్న యువకుడికి 32 ఏళ్లు జైలు శిక్ష, రూ.75 వేల జరిమానా విధిస్తూ నల్గొండ పోక్సో కోర్టు ఇన్ ఛార్జ్ న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెలువరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కథనం ప్రకారం : నల్గొండ పట్టణం పానగల్‌కి చెందిన గురజాల చందు (21) అనే యువకుడు నల్గొండ మండలానికి చెందిన ఓ బాలికను కిడ్నాప్ చేసి, పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత బలవంతంగా బాలికను పెళ్లి చేసుకున్నాడు. తన కుమార్తె కనిపించడం లేదని బాలిక కుటుంబసభ్యులు నల్గొండ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన

..మిగతా 2లో

# శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆలయానికి 25 లక్షలు విరాళం

## 25 లక్షల రూపాయలతో దాసంగాల మంటపం నిర్మాణం

## దాతలు హైదరాబాదు వాస్తవ్యులు టి శివకుమార్

గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(నమస్తే ఉదయం)శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అలివేలు మంగమ్మ దాసంగల మంటపం ప్రారంభించడం జరిగింది. జిల్లాలోని కేటీ దొడ్డి మండలం శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి దాసంగల మండపానికి వెంకటాపురం మురళి బంధువు అయిన హైదరాబాద్ మియాపూర్ వాస్తవ్యులు టి శివకుమార్ శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ దాసంగాల మంటపానికి 25 లక్షల రూపాయలతో దాసంగాల మంటపం కట్టించడం జరిగినది. అట్టి మండపాన్ని బుధవారం రోజు శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విరాళం అందించినటువంటి టి. శివకుమార్ ప్రారంభించడం జరిగినది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రమ్య ఇండస్ట్రీ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గాజులపాడు శేషురెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పద్మా రెడ్డి, నరేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





**శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ కొత్త గుడి నిర్మాణానికి 2 లక్షలు విరాళం అందజేసిన బండ్ల శ్రీదేవి బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు**

శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి అలివేలు మంగమ్మ కొత్త గుడి నిర్మాణానికి 2 లక్షల రూపాయల విరాళం అందజేశారు రమ్య ఇండస్ట్రీ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల శ్రీదేవి రాజశేఖర్ రెడ్డి దంపతులు. జోగులాంబ గద్వాల జిల్లా, కేటి దొడ్డి మండలం, శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలివేలు మంగమ్మ కొత్త గుడి నిర్మాణానికి 2 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు రమ్య ఇండస్ట్రీ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల శ్రీదేవి బండ్ల రాజశేఖర్ రెడ్డి దంపతులు విరాళం ఇవ్వడం జరిగినది. అందులో భాగంగానే బుధవారం రోజు శ్రీ పాగుంట వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలివేలు మంగమ్మ కొత్త గుడికి శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో భాగంగా శ్రీ పా గుంట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు




# అత్తాపూర్ శ్రీచైతన్య విద్యార్థులు క్యాట్ లెవెల్-1లో విజయభేరి..

## విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణం

**రాజేంద్రనగర్,అక్టోబర్22(నమస్తే ఉదయం)**

శ్రీచైతన్య స్మూత జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్ లెవల్-1పరీక్షల్లో అత్తాపూర్ బ్రాంచ్ విద్యార్థులు అద్భుత విజయాలు సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరూ తమ సృజనాత్మక ప్రతిభనుచాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్వింధ్య మాట్లాడుతూ...విద్యార్థుల కృషి, ఉపాధ్యాయులు మార్గదర్శకత వల్లే విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విభాగాల వారీగా మెరిసిన విద్యార్థులు మ్యాట్ విభాగంలో 13 మంది,ప్యాట్ విభాగంలో ఈ ముగ్గురు,చాట్ విభాగంలో 3 మంది.మొత్తం 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.పోటీలకు కూడా ఎంపిక కావడం విశేషం.లెవల్-2 పరీక్షలకు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్టు ఎంరశాల నిర్వాహకులు తెలిపారు.అభినందనలతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వింధ్య,డీన్ రాజేందర్,సి.బ్యాచ్ ఇన్చార్జ్ రాజు,కోఆర్డినేటర్ రాజ్ కు మార్,తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల విజయాలను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సవాలు జరిగాయి.కోఆర్డినేటర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కళలు,క్రీడల్లోనూ రాణించాలన్న దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటుతారని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు.




# తెలంగాణలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు

మొదటి పేజీ తరువాయి...

వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.



## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం

# రెండేళ్లలో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకు ఒకసారి సమావేశమై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యాక అక్కడ బందోబస్తు, ట్రాఫిక్ విధుల నిర్వహణకు సంబంధించి ముందుస్తుగానే తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలని రేవంత్ రెడ్డి పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ఆస్పత్రికి వివిధ రహదారులను అనుసంధానించే ప్రణాళికలు ఇప్పటి నుంచే రూపొందించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సీఎం సూచించారు.వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి : హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్మిస్తున్న ఆసుపత్రులు, మెడికల్ కళాశాలలకు ప్రతీ నిర్మాణానికి ఒక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ అధికారి నిర్మాణాలను 24 గంటలు పర్యవేక్షించేలా పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించాలని సూచించారు. వచ్చే జూన్ నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు వికాస్‌రాజ్, క్రిస్టియానా, ఇలంబర్తి, ముషారఫ్ అలీ ఫరూఖీ, హరిచందన తదితరులు పాల్గొన్నారు.26.30 ఎకరాల్లో ఆసుపత్రి నిర్మాణం : ఉస్మానియా జనరల్ ఆసుపత్రి నూతన భవనానికి జనవరి 31న సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ మైదానంలో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.ఈ కొత్త ఆసుపత్రి భవనం 2 వేల పడకలతో 26.30 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. రూ.2,400 కోట్లతో 14 అంతస్తుల్లో భవనాన్ని నిర్మిస్తున్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాల్లో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆసుపత్రిలో రోబోటిక్ సర్జరీలు చేపట్టే విధంగా సౌకర్యాలు కల్పించనున్నారు. నూతన ఆసుపత్రి రావడంతో 20 శాతం వైద్యుల సంఖ్య పెరగనుంది. రోజూ దాదాపు 5 వేల మందికి ఓపీ సేవలందించేలా అభివృద్ధి చేయనున్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ కేంద్రంగా ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం నిర్మాణం కానుంది

# మైనర్‌పై అత్యాచారం కేసులో సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి...

పోలీసులు చందును నిందితుడిగా గుర్తించారు. అతనిపై 2022 సెప్టెంబర్‌లో కిడ్నాప్, బాల్య వివాహం, పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. నిందితునికి 32 ఏళ్ల జైలుశిక్ష : 2022 డిసెంబర్ నుంచి కోర్టులో వాదనలు నడిచాయి. ఇవాళ నల్గొండ పోక్సో కోర్టు ఇన్చార్జ్ న్యాయమూర్తి రోజారమణి చందును దోషిగా తేల్చారు. పోక్సో యాక్టు కింద 20 సంవత్సరాలు, కిడ్నాప్ కింద పదేళ్లు, బాల్య వివాహం కింద రెండేళ్లు మొత్తం 32 ఏళ్లు జైలు శిక్ష, రూ.75 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పులో నల్గొండ కోర్టు ఇన్ ఛార్జి న్యాయమూర్తి రోజారమణి పేర్కొన్నారు.

"బాధితురాలు తనపై అత్యాచారం చేశాడని నల్గొండ పోలీస్ స్టేషన్‌లో 2022లో ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో నిందితునికి వ్యతిరేకంగా కోర్టులో సాక్ష్యాలు సమర్పించాం. మైనర్‌పై అత్యాచారం, కిడ్నాప్, బాల్య వివాహం నేరాల కింద 32 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. అలాగే నిందితునికి రూ.75వేల జరిమానా కూడా విధించింది - వేముల రంజిత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, నల్గొండ

ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానాలు : కఠిన శిక్షల ద్వారానే చిన్నారులపై అఘాయిత్యాలను, అత్యాచారయత్నాలను అరికట్టవచ్చని ప్రభుత్వం భావించి, ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోక్సో) పేరుతో ఓ ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. మైనర్లపై అత్యాచారాలకు పాల్పడే వారిపై ఈ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అత్యాచారమే కాదు, అభ్యంతరకరంగా తాకడం, దురుద్దేశంతో మాట్లాడినా పోక్సోచట్టాన్ని ప్రయోగిస్తున్నారు.

నిర్భయ ఫండ్ పేరుతో ప్రత్యేక నిధి : వీటిని అరికట్టేందుకు అవసరమైన సదుపాయాల కల్పనకు సంబంధించి నిర్భయ ఫండ్ పేరుతో ప్రత్యేకంగా నిధులను కూడా విడుదల చేస్తోంది. చిన్నారులపై దారుణ ఆకృత్యాలను అరికట్టేందుకు, పోక్సో కేసుల సత్వర విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు మొదలు అత్యాచారానికి సంబంధించి ఆధారాల సేకరణకు అవసరమైన ప్రత్యేకమైన కిట్లును కూడా సరఫరా చేస్తున్నారు.

# శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే జిఎంఆర్

## భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## ప్రజలకు పూర్తి భద్రత కల్పించే ఏర్పాట్లు చేయాలి

దేవరకద్ర (కురుమూర్తి) అక్టోబర్ 22(నమస్తే ఉదయం) పేదల దేవుడిగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఈనెల 22 నుండి 28 వరకు జరిగే శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులు కలెక్టర్ ఎస్పీలతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు. ముఖ్యంగా అలంకార మహోత్సవం రోజు , ఉద్దాల ఉత్సవం (ఈనెల 28వ తేదీ)రోజు ప్రజలు లక్షలాదిగా తరలి వస్తారని, దానికి తగ్గ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని, క్యూ లైన్ ల వద్ద, పార్కింగ్ వద్ద పటిష్టమైన బారికేడ్ల వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కరెంట్ అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని, శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని, మహాలక్ష్మీ ఉచిత బస్సు సౌకర్యం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్కువ బస్సులు నడపాలని, చైన్ స్నాచింగ్, పిక్ పాకెటర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్యాంబ్లింగ్ ను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులను కోరారు. ఈవ్ టీజింగ్ దృష్టిలో ఉంచుకొని షీ టీంలు ఏర్పాటు చేయాలని, మత్తు పదార్థాల పట్ల ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరించాలని, వీఐపీలకన్న సామాన్య భక్తులకే ప్రాధాన్యమివ్వాలని, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశిస్తూ, అందరం కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం ఎమ్మెల్యే జియంఆర్ చేద్దామన్నారు.



శ్రీశ్రీశ్రీ కురుమూర్తి ఉత్సవాల ఏర్పాట్ల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్




శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్, కలెక్టర్, ఎస్ పి



సమీక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు

# జీడికల్ శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిద్దాం

### ప్రజల భాగస్వామ్యం కుడా ఉండాలి
### శాసనసభ్యులు కడియం శ్రీహరి
### జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం
### బ్రహ్మోత్సవాల స్పెషల్ అధికారిగా జనగామ ఆర్డిఓ గోపీరామ్ నియామకం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఇతరులు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం): జిల్లా లోని లింఘాల ఘనపూర్ మండలం, జీడికల్ గ్రామం లోని శ్రీరామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు నవంబర్ జరగనున్న నేపథ్యంలో, బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని చేపట్టాలిసిన ఏర్పాట్ల పైన బుధవారం వివిధ శాఖల అధికారులతో ఆలయం వద్ద స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ...లి నవంబర్ 4 వ తేదీ నుండి 17 తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. నవంబర్ 10 వ తేదీన జరిగే స్వామి కల్యాణనికి అన్ని శాఖల అధికారులు సమన్వయము గా పని చేయాలన్నారు. గుడి పక్కన ఆలయ ప్రహరీ గోడ నుండి గుండం వరకు మెట్లు, రెండు గుండాల వద్ద ఫెన్సింగ్, గ్రామం నుండి ఆలయానికి వచ్చేందుకు సీసీ రోడ్, కల్యాణ మండపం వద్ద పిచ్చి చెట్లను తొలగింపు, ల్యాండ్ లేవలింగ్ తదితర పనులను వెంటనే చేపట్టాలన్నారు. అటవీ శాఖ అధికారుల సహకారం తో స్వామి నిత్య కైంకార్యానికి పూల తోట ఏర్పాటు చేయాలన్నారు. సెంట్రల్ లైటింగ్, రెడీ మెడ్ గా రెండు టాయిలెట్స్ లను అందుబాటులో పెట్టాలన్నారు శానిటేషన్ పక్కాగా జరగాలని, 24 గంటలు తాగు నీరు, విద్యుత్, మెడికల్ క్యాంపు, పోలీస్ భద్రత ఉండాలన్నారు. నవంబర్ 3 వ తేదీ వరకు అన్ని పనులు అయిపోవాలన్నారు. ముమ్ముందు జీడికల్ దేవస్థానం కి సంబంధించి, మాస్టర్ ప్లాన్ తయారు చేసి శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యం కుడా ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ...వివిధ శాఖల సమన్వయంతో గత జాతరను విజయవంతంగా నిర్వహించామని, ప్రత్యేక దృష్టి తో ఈసారి కూడా అన్ని శాఖల అధికారులు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిగేందుకు జనగామ ఆర్డిఓ గోపీరామ్ ని స్పెషల్ అధికారిగా నియమించామని, అలాగే కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసి ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తగు చర్యలు తీసుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. సీసీ రోడ్, మెట్లు, బుష్ క్లియరెన్స్, తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేస్తామనిఎక్కువ శానిటేషన్ వర్కర్స్ పెట్టి ఆలయ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేల చూడాలని డిపిఓ ని ఆదేశించారు. శాశ్వతంగా కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం కి కుడా చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ సిబ్బంది, మెడిసన్స్,అంబులెన్స్ అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కి తెలిపారు. ఫైర్ సేఫ్టీ తీసుకోవాలని..ఎక్కువ బస్ లు తిరిగేలాఆర్టిసి అధికారులు చూడాలని,గత జాతర సందర్బంగా... శాశ్వతంగా ట్రాన్స్ఫర్మ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రోటోకల్ సమస్య లు రాకుండా,చైన్ స్నాచింగ్ జరగకుండా చూడాలన్నారు. క్లోరినేషన్ చేస్తూ ఉండాలని, రోజుకి 3 సార్లు టెస్ట్ చేస్తూ తాగు నీరు ఎలాంటి కలుషితం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో డీసీపీ రాజా మహేందర్ నాయక్, ఆర్డీ వో గోపిరామ్, డిపిఓ స్వరూప, ఆలయ చైర్మన్ నరసింహులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ, మండల మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివ కుమార్, ఆలయ డైరెక్టర్లు, విద్యుత్, ఇంజనీరింగ్, మెడికల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



శ్రీనాథ్ శర్మ కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి

## మర్రి ముస్త్యాలలో బాధిత కుటుంబాలను పరామర్శించిన కొమ్మూరి ప్రతాపరెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం): జిల్లా లోని జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం, మర్రి ముస్త్యాల గ్రామంలో ఈ మధ్యన మరణించిన శ్రీనాథ్ శర్మ, ఒగ్గు తిరుపతి కుటుంబాలను బుధవారం డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గం ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచం మల్లేశం, చేర్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, కొమురవెల్లి మండల ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్ , కొమురవెల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, వినీత్, జంగని రవి, తురాయి నవీన్ గౌడ్, వంగ కృష్ణారెడ్డి, వంగ సంజీవరెడ్డి, ఏంటే శ్రీనివాస్, జంగని నాగరాజు, దువ్వల రమేష్, జక్కనపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమీక్షా నిర్వహిస్తున్న స్పెషల్ అధికారిని యాష్మిన్ బాషా



## పత్తి,వరి ధాన్యం కొనుగోల్లు సజావుగా జరగాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ యాస్మిన్ బాషా


జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం): జిల్లా లో పత్తి,వరి ధాన్యం కొనుగోల్లు సజావుగా జరగాలని, పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న ప్రొక్యూర్మెంట్ స్పెషల్ ఆఫీసర్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కి నియమాకం అయిన యాస్మీన్ బాషా ఐ.ఎ.ఎస్, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్. బుధవారం రోజున కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, సివిల్ సప్లై మార్కెటింగ్ తదితర శాఖల అధికారులతో.. అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి రివ్యూ చేశారు. ఈ సందర్బంగా స్పెషల్ అధికారి. జిల్లా లో వరి ధాన్యం,పత్తి కొనుగోలు కు సంబందించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.

కొనుగోలు సజావుగా సాగేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు.

కపాస్ కిసాన్ యాప్ కు సంబంధించిన ఫ్లెక్సీలు బ్యానర్లు రైతులకు కనబడే విధంగా ఏర్పాటు చేయలన్నారు.

నూతనముగా తీసుకవచ్చిన కపాస్ కిసాన్ ఆప్ నందు స్లాట్ బుకింగ్ నమోదుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుటకుగాను మార్కెట్ యార్డుల యందు, కొనుగోలు కేంద్రాల వద్ద ఫ్లెక్సీ బ్యానర్ లు, గ్రామాల యందు టాం టాం, వాయిస్, విడియో రికార్డింగ్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారిని అంబికా సోని, ఇతర వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి, సివిల్ సప్లై తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన నాగరిగారి ప్రియతమును సత్కరించిన నాయకులు..

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారిని గుర్తిస్తుంది:పత్తి కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( బోడుప్పల్ మున్సిపాలిటీ ) అక్టోబర్ 22 ( నమస్తే ఉదయం ) కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారిని గుర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ అన్నారు. బుధవారం వెంకటాద్రి కాలనీ లో ఆల్ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్గా నియమితులైన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంను మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ప్రీతంను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి మంచి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. ప్రియతమన్న ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం %దీ% బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్, బోడుప్పల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరు నవీన్, పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు, కీసర మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ నరసింహ, నాగారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ సంతోష్, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గిరి, భూసంరక్షణ సమితి చైర్మన్ బుగ్గ మైసయ్య, ఎస్సీ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం):జిల్లా లోని లింగాల గణపురం మండలం, బండ్లగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. మొత్తం ఎన్ని నిర్మాణాలు ఈ గ్రామంలో జరుగుతున్నాయని అవి ఏ ఏ దశలో ఉన్నాయో అని అధికారులను అడిగి తెలుసుకుని వాటిని కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతంగా చేయాలన్నారు,దశ ల వారీగా నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తూ ప్రభుత్వం అందించే ఆర్థిక ఆసరా ని పొందాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండువగా పాగుంట వెంకన్న రథోత్సవం

### వేలాదిగా తరలివచ్చిన భక్త జనసందోహం
### రథోత్సవం ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22(నమస్తే ఉదయం)అశేష జనవాహిన మధ్య పాగుంట వెంకటేశ్వర స్వామి రథోత్సవం కార్యక్రమం కన్ను పండువగా సాగింది. భక్తుల కోరికలు తీర్చే వెంకన్నగా విరాజిల్లుతున్న కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన స్వామి వారి రథోత్సవం బుధవారం సాయంత్రం అంగరంగా వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు హెూమాలు చేశారు. సాయంత్రం శ్రీవారిని పల్లకిలో ఆలయం చుట్టూ ఊరేగింపుగా నిర్వహించి, అనంతరం రథోత్సవం పై ఆసీనులు చేశారు. అశేష జన వాహిన మధ్య పాగుంట వెంకటేశ్వర స్వామి రథోత్సవం, అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. రథోత్సవం సందర్భంగా జాతర ప్రాంగణం భక్త జనసందోహంతో కిక్కిరిసిపో యింది. తేరును లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. వేలాది భక్త జనసందోహం మధ్య రథచక్రాలు కదిలాయి. ఆ ప్రాంతమంతా గోవింద నామస్మరణతో మారుమోగింది. దేవస్థానం ముఖ ద్వారం నుంచి గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వరకు భక్తులు రథాన్ని లాగి తరువాత రథాన్ని తిరిగి యథాస్థానం వరకు లాగారు. వివిధ ప్రాం తాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కి రిసింది. భక్తులతో తినుబండారాలు, గాజులు, చెరుకు గడల దుకా ణాలు కిటకిటలాడాయి. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో రైతాంగం సంతోషంగా, లాభ సాటిగా సాగు చేయాలని ఆ కాంక్షించారు. తెలంగాణ రా ష్ట్రం ప్రపంచ స్థాయిలోనే ప్ర త్యేక గుర్తింపు ఉండాలని స్వా మి వారి కృప కటాక్షం రాష్ట్రం పై చూపాలని, ప్రభుత్వానికి ప్రజలకు మంచి జరగాలని స్వామి వారిని కోరకుంటున్న ట్లు తెలిపారు. గద్వాల ఎమ్మెల్యే వెంటా గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, ఆలయ ఈఓ పురేందర్ కుమార్, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, జమ్ములమ్మ ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఆలయం కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయకులు ఉరుకుందు, నవీన్ రెడ్డి, యుగంధర్ గౌడ్, వెంకటాపురం గోపి శేఖర్ రెడ్డి,రాజేష్, చంద్రశేఖర్, తిమ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, అమరేష్, గోపి, శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## గద్వాల నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 316.45 కోట్లు మంజూరు: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

### ఆర్ అండ్ బి రోడ్లకు మహర్దశ
### రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం

ఇందుకు సహకరించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల జిల్లా ప్రతినిధి , అక్టోబర్ 22(నమస్తే ఉదయం)పదేండ్లు రిపేర్లకు నోచుకోని రోడ్లకు తెలంగాణ ప్రభుత్వం హ్యామ్ విధానంలో మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించిందని ఇందులో భాగంగా గద్వాల జిల్లాలో రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశారని , ఇందుకు సీఎం సీఎం రేవంత్ రెడ్డి, రోడ్డు రవాణ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పునరుద్ధరణకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, ఇందులో భాగంగా గద్వాల నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల పునరుద్ధరణకు రూ.316.45 కోట్ల నిధులు మంజూరనట్లు గద్వాల ఎమ్మెల్యే తెలియజేశారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని హామ్ ద్వారా ఆర్ అండి బి రోడ్లకు రూ.162.45 కోట్లు, పంచాయతీ రాజ్ రోడ్లకు రూ.154కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఆర్ అండి బి రోడ్లకుగానుఎరిగెర- అయిజ- అలంపూర్ రోడ్(బల్గెర, మిట్టదొడ్డి, తుమ్మలపల్లి) రూ.9.61 కోట్లు, గద్వాల్ - రంగాపూర్ రోడ్డు (గద్వాల, జమ్మిచేడు, పూడూరు %ఇ% రోడ్, వీరాపురం, పుటాన్ పల్లి, అనంతపురం ఎర్రవల్లి) రూ.39.84 కోట్లు, గద్వాల రాయచూర్ రహదారి రూ.74.29 కోట్లు, గద్వాల అయిజ రోడ్డు(గద్వాల, పరుమాల, కుర్వపల్లి, పెద్దపల్లి, బూడిదపాడు, అమరవాయి, మల్దకల్) రూ.24.32కోట్లు, బల్గెర మాచర్ల రోడ్డు రూ.1.5కోట్లు, గట్టు మాచర్ల రోడ్డు (20/2 నుండి 25/3) రూ.12.80 కోట్లు మంజూరయ్యాయి. అదే విధంగా హ్యామ్ ద్వారా గద్వాల్ నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ రోడ్ల కిందా పీడబ్ల్యూడి రోడ్ నుండి పార్చర్ల, పీడబ్ల్యూడి రోడ్ నుండి కొత్తపాలెం, మార్లబీడు పీడబ్ల్యూడి రోడ్ నుండి కోతుల గిద్ద, పీజేపీ రోడ్ నుండి బీంపురం, పీడబ్ల్యూడి రోడ్ నుండి బస్వాపూర్ వయా అనంతపూర్, నందిన్నె నుండి మాచర్ల, వాయిల్ కుంట తండా నుండి మల్లాపూరం తండా, మల్దకల్ జడ్పీ రోడ్ నుండి ఆరగిద్ద, గొర్లఖాన్ దొడ్డి నుండి ఆరగిద్ద, రంగాపూర్ నుండి బస్వాపూర్, పీడబ్ల్యూడి రోడ్ నుండి పాతపాలెం, పీడబ్ల్యూడి రోడ్ నుండి ముసల్ దొడ్డి వయా కొండాపురం, పీడబ్ల్యూడి రోడ్ నుండి పూజారి తండా వయా గువ్వలదిన్నె, పీడబ్ల్యూడి రోడ్ నుండి రంగాపుర్ వయా మైలగడ్డ, మల్దకల్ నుండి విఠాలపూర్ వయా ఎల్కూర్, బిజ్వారం నుండి మద్దెలబండ వయా ఉలిగేపల్లి, నేతువానిపల్లి, ఉల్లిగేపల్లి నుండి దాసరపల్లిగ్రామీణ రోడ్డు పునరుద్ధరణకు రూ.154 కోట్లు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గద్వాలలో నర్సింగ్ కళాశాల నిర్మాణం పూర్తి చేసినట్లు, నవంబర్ 25 నాడు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి చేత మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని తెలిపారు. 80 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం నిర్మాణం భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే వ్యవసాయ రంగంలో కూడా రైతులు పండించిన వరి ధాన్యంలో గోదాంలో నిల్వ ఉ ంచడానికి గోదాములను కేటాయించడం జరిగిందని గద్వాల నుండి ఇతర ప్రాంతాలకు ధాన్యమును సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జమ్ములమ్మ ఆలయ కమిటి చైర్మన్ వెంకట్రాములు, మాజీ జడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు విక్రమ్ సింహ రెడ్డి, శేఖర్, నాగులుయాదవ్, కుర్మన్న, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.



## సంబురంగా సదర్ ఉత్సవాలు..
## ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు

### మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా సదర్ ఉత్సవాలు..

### ఉత్సవాల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్,అక్టోబర్22(నమస్తే ఉదయం)దీపావళి ఉత్సవాల్లో యాదవ సోదరులు నిర్వహించే సదర్ ఉత్సవాలు మన సంస్కృతి,సంప్రదాయాలను వ్యక్తపరుస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇలాంటి కార్యక్రమాలతోనే మన సంస్కృతి,సంప్రదాయాలను భావి తరాలకు తెలియజేసే గొప్ప అవకాశం దక్కుతుందని ఆయన వ్యాఖ్యానించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో అఖిల భారత్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన ఉత్సవాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పాడి పశువులను ప్రేమిస్తూ దైవంగా భావించి జరిపి ఉత్సవమే సదర్ పండుగలు భాగమన్నారు.దున్నరాజులను అలంకరించి పూజించి చేసే కోలాహలంలో యాదవుల సోదరులకు దీపావళి అనంతరం జరిపి ఒక గొప్ప పండుగని ప్రతి ఏటా ఇంకా వైభవంగా జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు.శ్రీకృష్ణుని లక్ష్మీమాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు వివరించారు.ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మైలార్ దేవ్‌పల్లి అఖిల భారత యాదవ సంఘం కమిటీకి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్లోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు,యాదవ్ కమిటీ సభ్యులు,యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



గణపురం గ్రామంలో వార్షికోత్సవ వేడుకల్లో హోమంలో పాల్గొన్న భక్తులు..

## భక్తుల ఇష్ట దైవం సీతారామాంజనేయ స్వామి 15 వార్షికోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపాలిటీ ) ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘనపురం గ్రామంలో బుధవారం సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం 15వ వార్షికోత్సవం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో హోమం, అభిషేకంతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా దేవాలయ ఫౌండర్, చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ వేముల మమత మహేష్ గౌడ్ విచ్చేసి హోమం, అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు వేముల రాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, మండల కృష్ణ గౌడ్, వేముల శంకర్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, నాయకులు వేముల మహేశ్వర్ గౌడ్, వేముల కుమార్ గౌడ్,మంతెన సాయి రెడ్డి, వేముల ప్రకాష్ గౌడ్, వేముల విక్రమ్ గౌడ్, వేముల పృథ్వీ రాజ్ గౌడ్, కట్కూరి భాను గౌడ్, కట్కూరి మంగ, కట్కూరి శ్రావణి, డొంకెన శ్రావన్ గౌడ్, వేముల మణిశరణ్ గౌడ్ దేవాలయ అర్చకులు దేవనూరి రాజేశ్వర్ శర్మ , గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ మాజీ పటేల్ స్వర్గీయ వెంగల్ రెడ్డి సమాధి వద్ద కుటుంబ సభ్యులు

## మాజీ పటేల్ వెంగల్ రెడ్డికి నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు

కొత్తకోట, అక్టోబర్ 22(నమస్తే ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామం మాజీ పటేల్ వెంగల్ రెడ్డి సమాధి వద్ద కుటుంబ సభ్యులు దీపావళి పండుగ రోజు ప్రతి ఏడాది గ్రామంలో జరుపుకునే పెద్దల సంస్మరణ సందర్భంగా నివాళులర్పించారు. స్వర్గీయపటేల్ వెంగల్ రెడ్డి కి నివాళులు అర్పించిన వారిలో కుటుంబ సభ్యులు మూల మళ్ళ భాగ్యమ్మ సత్యనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మెన్ రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి , సరస్వతమ్మ యుగంధర్ రెడ్డి, చక్రగిరి వర్ధన్ రెడ్డి ,విహారిక విక్రమ్ సింహారెడ్డి,హేమా రాంచరణ్ రెడ్డి లుపెద్దలను స్మరించి నైవేద్యం సమర్పించారు.

### మైలార్ దేవ్‌పల్లిలో
## వైభవంగా సదర్ ఉత్సవం

### సదరు ఉత్సవంలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి



రాజేంద్రనగర్,అక్టోబర్22 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి మైలార్ దేవ్ పల్లిలో మంగళవారం రాత్రి అఖిల భారత్ సదర్ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.మైలార్ దేవ్ పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షులు అక్కేమ్ కృష్ణయాదవ్ సారధ్యంలో శివాజీచౌక్ చౌరస్తాలో జరిగిన సదర్ సమ్మేళనంలో ముఖ్యఅతిథులుగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రాలో యాదవులకు సంబంధించిన పాటలతో హోరెత్తించారు.దీపావళి పండుగ సందర్భంగా యాదవులు కుల పండుగగా భావించే సదర్ యాదవ సంఘం నాయకులతో కలిసి యాదవుల కుల దైవం అయిన శ్రీకృష్ణ భగవానుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దున్నపోతుల విద్యాసాలు ప్రదర్శించారు.రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి యాదవులకు సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.యాదవుల ఐక్యతకు స్ఫూర్తిగా సదర్ సమ్మేళాన్ని నిర్వహిస్తున్నారని,అందంగా ఆకట్టుకునేరీతిలో ముస్తాబు చేసిన దున్నపోతుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు.ప్రతి యేటా నిర్వహిస్తున్న సదర్ ఉత్సవాలు ఈ ఏడాది సైతం నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్సహంతో నిర్వహించడం సంతోషంగా ఉ ందన్నారు.యాదవ సోదరులు సదరు పండుగ విన్యాసాల కోసం వారి అత్యుత్తమ మగ గేదెలను ప్రదర్శించడానికి ప్రతి కుటుంబం ఈఅవకాశాన్ని ఉపయోగించుకుంటుంది. గేదెలను నూనెతో మెరుస్తూ,వాటి కొమ్ములు,శరీరానికి రంగులు వేయడం,మెడ చుట్టూ దండలు,వాటి పాదాలకు చీలమండలు (గజ్జలు),మెడ లేదా నుదుటిపై గంటలతో సీ-షెల్ బ్యాండ్లు,వాటి కొమ్ములపై నెమలి ఈకలతో అలంకరించబడి ఉంటాయి అలా వాటిని చూడటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుటుంబ సభ్యులు కుమార్ యాదవ్,పల్లాశంకర్ యాదవ్,తోట మహేందర్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్ గారు,నోముల రాము యాదవ్,అక్కేమ్ రఘు యాదవ్,గుమ్మడి కుమార్,మైసిరెడ్డి,బండ రాజేష్ యాదవ్,అక్కేమ్ శ్రీనాథ్ యాదవ్,సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ప్రవీణ్,మహేందర్ ముదిరాజ్,అశోక్, మహేష్,నరేష్ యాదవ్,సంపత్ కుమార్, నాయకులు,కార్యకర్తలు,తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



కార్తీక మాసం మొదటి రోజున పూజలు చేస్తున్న భక్తురాలు

## పూజలు చేయడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ ) అక్టోబర్ 22 ( నమస్తే ఉదయం ) బుధవారం :- కార్తీక మాసం ప్రారంభం కావడంతో భక్తురాలు తెల్లవారుజామున పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. కార్తీక మాస పూజలు ప్రారంభమైనాయి శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం అల్వాలలో వేకువ జామునే మహిళలు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం 22 వ తేదీ నుండి మొదలైన ఈ కార్తీకమాసం వేడుకలు 20 నవంబర్ 20 వ వరకు కొనసాగుతాయని ఆలయ పూజారులు తెలిపారు. ఆలయంలో పూజలు నిర్వహించేవారు ముందుగానే కుల గోత్రాలతో సంప్రదించాలని భక్తులకు సూచించారు. నేషనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన నాగరిగారి ప్రియతమును సత్కరించిన నాయకులు..%ళి9:47 జూఎ, 22/10/2025రి ఖుఋఋఎ%: కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారిని గుర్తిస్తుంది:పత్తి కుమార్ మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( బోడుప్పల్ మున్సిపాలిటీ ) అక్టోబర్ 22 ( నమస్తే ఉదయం ) కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారిని గుర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లాఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ అన్నారు. బుధవారం వెంకటాద్రి కాలనీ లో ఆల్ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్గా నియమితులైన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంను మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ప్రీతంను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి మంచి అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. ప్రియతమన్న ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం %దీ% బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్, బోడుప్పల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరు నవీన్, పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు, కీసర మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ నరసింహ, నాగారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ సంతోష్, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గిరి, భూసంరక్షణ సమితి చైర్మన్ బుగ్గ మైసయ్య, ఎస్సీ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు..తప్పిన పెను ప్రమాదం

రాజేంద్రనగర్,అక్టోబర్22(నమస్తే ఉదయం) ఓ స్కూల్ బస్సులో హఠాత్తుగా మంటలు చెలరేగిన ఘటన మైలార్ దేవ్ పల్లి లక్ష్మీగూడ రోడ్డులో చోటు చేసుకుంది.లక్ష్మీగూడ వాంబే కాలనీ మార్గంలో వెళ్తున్న బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బస్సులో ఇంజిన్ భాగం నుంచి మంటలు వ్యాపించాయి.పొగలు రావడం గమనించిన డ్రైవర్ హరిప్రసాద్ వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డుపక్కకు నిలిపాడు.కొద్ది నిమిషాల్లోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించాయి.ఆ తర్వాత అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా.. చంద్రాయణగుట్టకు చెందిన ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు.అయితే,ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులు ఎవరూ బస్సులో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.అందరూ ఊపిరి పీల్చుకున్నారు.అయితే,బస్సులో మంటలు చెలరేగడానికి కారణాలు తెలియరాలేదు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.బస్సు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న బైక్..విద్యార్థి మృతి..



రాజేంద్రనగర్,అక్టోబర్22(నమస్తే ఉ దయం)బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఓ యువకుడు దుర్మరణం చెందాడు.ఈ ఘటన శివరాంపల్లి మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్ పై మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.దూద్ బౌలికి చెందిన మహమ్మద్ రషీదుద్దీన్ కుమారుడు మహమ్మద్ రయానుదుద్దీన్ (21)బీఫార్మసీ పూర్తి చేసి గ్రూప్స్ కి ప్రిపేర్ అవుతున్నాడు.మంగళవారం మధ్య రాత్రి చంద్రాయనగుట్ట బండ్లగూడలో నివాసముండే తన మిత్రుల వద్దకు కంబైన్డ్ స్టడీ చేసేందుకు తన బుల్లెట్ వాహనంపై దూద్ బౌలి నుండి బండ్లగూడకు బయలుదేరాడు.శివరాంపల్లి వద్ద మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్ పై కెఏ.వి1059 నెంబర్ గల బుల్లెట్ బండి అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది.దీంతో విద్యార్థి తలకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.కానీ రయానుద్దీన్ అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు.12 సంవత్సరాల క్రితం ఇదే రోజు తన కూతురు చనిపోయిందని మరల అదే రోజు తన కుమారుడు చనిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నిరుగా విలపించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## అత్తాపూర్లో 9వ అంతస్తుపై నుంచి కిందపడి కార్మికుడికి తీవ్ర గాయాలు..

రాజేంద్రనగర్,అక్టోబర్22(నమస్తే ఉదయం)నగర శివారు అత్తాపూర్ లో విషాదం చోటుచేసుకుంది.బుధవారం తెల్లవారుజామున శిఖరావన్ అపార్ట్‌మెంట్స్‌లోని తొమ్మిదో అంతస్తు నుంచి కిందపడ్డాడు.ఈ సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది.సిఐ నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం...అత్తాపూర్‌లోని శిఖరావన్ అపార్ట్ మెంట్ 9వ అంతస్తులో ఫాల్ సీలింగ్ పనులు చేస్తున్న సోహెల్ (28)ప్రమాదవశాత్తు కాలుజారి కింది అంతస్తులో పార్క్ చేసి ఉన్న కారుపై పడ్డాడు.పైనుంచి పార్క్ చేసి ఉన్న కారుపై పడటంతో పెద్ద శబ్దం వచ్చింది.దీంతో ఉలిక్కిపడ్డ సెక్యూరిటీ సిబ్బంది,అపార్ట్మెంట్ వాసులు కారు వద్దకు వచ్చి చూడగా..తీవ్రగాయాలతో పడిఉన్న వ్యక్తి కనిపించాడు.రక్తపు మడుగులో పడి ఉన్న సోహెల్ ను అపార్ట్మెంట్ వాసులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది..108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వ్యక్తిని ఉ స్మానియా ఆస్పత్రికి తరలించారు.సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఆ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడా.?లేదా ప్రమాదవశాత్తూ కిందపడ్డాడా.? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733